ఏప్రిల్ 24, 2004

## ప్రవాస భారతీయుల నుండి డిపాజిట్ల స్వీకరణపై కొన్ని సంస్థలపై నిషేధం విధించిన రిజర్వు బ్యాంకు

ప్రవాస భారతీయుల నుండి తాజాగా వచ్చిన సొమ్ము నుండి డిపాజిట్లను సేకరించడంపై కొన్ని సంస్థలపై రిజర్వు బ్యాంకు నేడు నిషేధం విధించింది. ప్రవాస భారతీయుల ఎన్ఆర్ఇ ఎకౌంటు లేదా ఎఫ్‌సిఎన్ఆర్ (బ్యాంకులు) ఎకౌంటుకు డెబిట్ చేయడం ద్వారా ఈ సంస్థలు డిపాజిట్లను సేకరించడాన్ని కూడా నిషేధించడం జరిగింది. అయితే ప్రస్తుతం ఉన్న డిపాజిట్లను వారు కొనసాగించవచ్చు. ఇవి తమ దేశానికి తిరిగి తీసుకొని పోదగినవైనా కావచ్చు లేదా తీసుకొని పోలేనివి కావచ్చు.

సవరించబడిన ఈ విధానం వెంటనే అమలులోకి వస్తుందని బ్యాంకు తెలిపింది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో, ఈ అంశాన్ని పూర్తిగా సమీక్షించిన పిదప అధీకృత డీలర్లు కాని కొన్ని సంస్థలు ప్రవాస భారతీయుల నుండి డిపాజిట్లు స్వీకరించరాదనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ప్రస్తుతం అమలులో ఉన్న విధి విధానాల ప్రకారం, అధీకృత డీలర్లే కాకుండా, కంపెనీల చట్టం 1956 కింద నమోదైన కంపెనీలు (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలతో సహా) పార్లమెంటు లేదా రాష్ట్ర విధానసభలు చేసిన చట్టాల ద్వారా ఏర్పాటైన బాడీ కార్పొరేట్లు మాత్రమే ప్రవాస భారతీయుల నుండి తిరిగి

తీసుకొనిపోగలిగే డిపాజిట్లను సేకరించడానికి అనుమతి పొందాయి. దేశంలోని వ్యక్తిగత, వ్యాపార సంస్థలు, కంపెనీలు తిరిగి తీసుకుపోలేని డిపాజిట్లను సేకరించడానికి మాత్రమే అనుమతింపబడ్డాయి. ఈ డిపాజిట్లపై వడ్డీని మాత్రం, తమ దేశానికి తీసుకొనిపోయే వీలుంది.

అధీకృత డీలరు బ్యాంకులు సవరించబడిన ఉత్తర్వుల సారాంశాన్ని తమ ఖాతాదారుల దృష్టికి తీసుకొని వెళ్ళమని కోరడం జరిగింది.

**పి.వి. సదానందన్**
మేనేజర్

పత్రికా ప్రకటనః 2003 - 2004/1264